ప్రజాశక్తి

బుధవారం 10 సెప్టెంబర్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

రైతులకు సాయంపై మీనమేషాలు

- స్పందించని మంత్రులు లోకేష్, మనోహర్
- ప్రకృతి వైపరిత్యాల మార్గదర్శకాలు వర్తించవంటున్న అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రైతులకు సాయం అందించే విషయంలో రాష్ట్రంలో అత్యంత కీలక నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యే నోరుపెదపడం లేదు. కృష్ణాపశ్చిమ డెల్టాలో పరిధిలోని మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలో నాలుగు మండలాల్లో జులై, ఆగస్టు నెలల్లో అధిక వర్షాలకు వరి పైర్లు నీట మునిగి దెబ్బతిన్నా బాధిత రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలేదు. ప్రధానంగా కొల్లిపర, దుగ్గిరాల, మంగళగిరి, చేబ్రోలు, పెదకాకాని మండలాల్లో వరి సాగు చేసిన రైతులు ఇప్పటి వరకు రెండుసార్లు వెదపద్ధతిలో విత్తనాలు చల్లగా భారీ వర్షాల వల్ల నష్టం జరిగింది. పైరు ఎదుగుదల దశలోనే సంభవించిన వైపరిత్యాల వల్ల ఎకరాకు రూ.20 వేల వరకు రైతులు నష్టపోయారు. గత నెల 12, 13 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షం వల్ల జిల్లాలోని దాదాపు లక్ష ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇందులో 70 వేల ఎకరాల్లో వెదపద్ధతిలో సాగు చేసిన భూముల్లో వరి పైరు తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పటికే రెండు సార్లు నష్టపోయిన రైతులు మూడో సారి వెదపద్ధతిలో సాగుకు అవకాశాలు లేక రైతులు అల్లాడుతున్నారు.



ఆగస్టులో అధిక వర్షాలతో దుగ్గిరాల, కొల్లిపర మండలాల్లో నీట మునిగిన పైర్లు (ఫైల్)

జిల్లాలో ఈ ఏడాది 1.45 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా ఈ ఏడాది ఇప్పటి వరకు 1.32 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇందులో మొదటి రెండు విడతల్లోనే 70 వేల ఎకరాల్లో నష్టంజరిగింది. అధికారుల అంచనాల ప్రకారం మొత్తం 16 వేల మంది రైతులకు చెందిన 60 వేల ఎకరాల్లో వరి పైర్లకు నష్టం జరిగింది. కానీ ప్రకృతి వైపరిత్యాల సహాయ నిధి కింద సాయం అందించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు అంగీకరించడం లేదని, అందువల్ల రైతులకు సాయం అందించే పరిస్థితి లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. వరి కోతలకు సిద్ధంగా ఉండి 33 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగితే పంట నష్టపరిహారం అందించే అవకాశం

▶ 2లో



పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాలో కార్మికులు, కెవిపిఎస్, సిఐటియు నాయకులు

పారిశుధ్య కార్మికులపై కులం పేరుతో దూషణ, దాడి

నిందితునిపై అట్రాసిటీ కేసు, కఠిన శిక్ష కోసం పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను కులం పేరుతో ధూషించి మహిళలపై దాడిచేసిన దానబోయిన వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ధర్నా చేపట్టారు. ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అధ్యక్షత వహించగా మద్దతుగా మాల్యాద్రి మాట్లాడారు. పాలకులు దగ్గరగా ఉండే రాజధాని ప్రాంతంలోనే పారిశుధ్య కార్మికులకు, దళితులకు రక్షణ లేకపోతే మిగతా ఎక్కడా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. ఘటన జరిగి 24 గంటలవుతున్నా నిందితులపై ఇప్పటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని, తక్షణం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎ.అశోక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఎన్.శివాజీ, గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్ మాట్లాడుతూ ఇంట్లోని చెత్తను తీసుకెళ్లాలని వంశీ చెప్పగా దాన్ని బయట వేస్తే తీసుకెళ్తామని చెప్పిన కార్మికులను దూషించి, దాడికి పాల్పన వారికి తగిన శిక్ష పడే వరకూ ఉద్యమిస్తామని, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని

▶ 2లో



ఎరువుల కొరతపై వైసిపి నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరతపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 'అన్నదాత పోరు' పేరుతో ధర్నాలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరులో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. అనంతరం కార్యాలయంలో పరిపాలన అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడుతున్న తమను కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలన్నారు. అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు సంక్షోభంలో ఉంటే కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని, రైతులు యూరియా కోసం క్యూలో నిలబడితే దానిని బఫే భోజనాలతో పోల్చటం దౌర్భాగ్యమని విమర్శించారు. వైసిపి జిల్లా పరిశీలకులు పోతిన మహేష్ మాట్లాడుతూ గత సీజన్‌లో ఏ పంటకూ మద్దతు ధరల్లేక రైతులు నష్టపోయారని, ఈ ఏడాది ఆదిలోనే యూరియా కొరత, నకిలీ ఎరువులతో రైతు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ప్రభుత్వం ముందు చూపు లేకపోవడమే ఎరువుల కొరతకు కారణమన్నారు. నాయకులు నూరి ఫాతిమా, డైమండ్‌బాబు, బి.కిరణ్‌కుమార్, ఎన్.రాజునారాయణ, షేక్ మస్తాన్‌వలి, ఎం.వెంకటప్పరెడ్డి, ఎం.పురుషోత్తం, కె.కోటేశ్వరరావు, బి.రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణకు తరలుతున్న యూరియా సీజ్

ప్రజాశక్తి - నకరికల్లు : యూరియా అక్రమంగా తరలకుండా తనిఖీ చేసేందుకు రాష్ట్ర సరిహద్దులోని పొందుగుల చెక్‌పోస్టు వద్దకు వెళ్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు నకరికల్లు-త్రిపురాపురం గ్రామాల మధ్య యూరియా లోడుతో ఆటో వెళ్లడం గమనించారు. తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలివ్వగా రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ శాఖలవారు రంగంలోకి దిగారు. కుంకలగుంట గ్రామం నుండి తెలంగాణలోనిత్రిపురారం మండలం మంగాపురం తండాకు 20 బస్తాల యూరియాను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం కుంకలగుంటలోని ఎరువుల దుకాణాల్లో తహశీల్దార్ పుల్లారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణదేవరాయులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఎరువులను తరలిస్తున్న ఘటనలో రామావత్ లచ్చు, ఇస్లావత్ వెంకట్రావుపై కేసు నమోదుకు ఎస్ఐను పల్నాడు కలెక్టర్ ఆదేశించారు.





విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

15-19 తేదీల్లో రాష్ట్రవాప్యతంగా నిర్వహణ - వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 15-19 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న 'యుటియఫ్ రణభేరి'ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తయ్యి మూణ్ణెల్లు కావొస్తున్నా ఉపాధ్యాయులను పాత స్థానాల్లోనే కొనసాగిస్తున్నారని, 3 నెలలుగా మినిమం టైం స్కేలు జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్ సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని, సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయ్యాయని తెలిపారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లను మిగులు పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని, బోధనకు ఆటంకం కలిగించేలా విద్యాసంవత్సరం ప్రారంభంలో యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేశారని, బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరాడకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్, అప్లోడింగ్ కార్యక్రమంగా 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని మార్చివేసి, స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేశారన్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన

▶ 2లో

ఎరువులివ్వలేక రైతులను వీధులపాలు చేస్తున్న ప్రభుత్వం : వైసిపి

ప్రజాశక్తి - తెనాలి

రైతులకు సకాలంలో ఎరువులు అందించలేక వీధులపాలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైసిపి 'అన్నదాత పోరు'లో భాగంగా పట్టణంలో శివకుమార్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. శివాజీ చౌక్ నుంచి గాంధీ చౌక్ , బోస్ రోడ్డు మీదుగా ఎడ్లబండిపై నాయకులు ప్రదర్శనగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వైసిపి శ్రేణులను అడ్డుకునేందుకు విఫలయత్నం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను జగన్ ఏర్పాటు చేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందని అన్నారు. రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, వీరమల్లు సినిమా ప్రచారానికి మాత్రం ముందుందని ఎద్దేవా చేశారు. వైసిపి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళి మాట్లాడుతూ కొండవీటి వాగు వల్ల పొన్నూరులో 30వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, నష్టపరిహారంతో పాటు రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. యాంకర్ శ్యామల మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన చంద్ర గ్రహణం మూడు గంటల్లో వీడినప్పటికీ ఏడాదిన్నర క్రితం రాష్ట్రానికి పట్టిన చంద్ర గ్రహణం వీడిపోలేదని, ఇంకా మూడున్నరేళ్ల ప్రజలకు ఈ ప్రభుత్వంతో ఇక్కట్లు తప్పవని అన్నారు. లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ రైతుల కోసం ప్రాజెక్టులు, నీళ్ల, పెట్టుబడులు తీసుకురాలేని ప్రభుత్వం, రాష్ట్రాన్ని రాహువులా పట్టిపీడిస్తోందని, రైతులు ఎరువుల కోసం అల్లాడుతుంటే పిట్టకథలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని దుయ్యబట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మరుగుడు హనుమంతరావు, లేళ్ల అప్పిరెడ్డి, తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కౌన్సిలర్లు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.



వైసిపి శ్రేణులను బారికేడ్లతో అడ్డుకుంటున్న పోలీసులు, సబ్ కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు



సాగర్‌ను సందర్శించిన పల్నాడు కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలపై సాగర్ ప్రాజెక్టు అధికారులను అడిగారు. తెలంగాణ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతమైన బుద్ధవనాన్ని సందర్శించారు. తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన టీ జంక్షన్ తనిఖీలు నిర్వహించారు. ఇరిగేషన్ డిఇ మురళి, ఆర్డీవో మురళీకృష్ణ, మాచర్ల రూరల్ సిఐ షేక్. నఫీజ్‌బాష, తహశీల్దార్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు

దాడికి గురైన యువకుడు మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీస్‌ల కథనం ప్రకారం.. లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంగడిగుంట గాంధీ నగర్ మూడో లైన్ వద్ద సోమవారం అర్ధరాత్రి కొందరు యువకుల మధ్య ఘర్షణ జరిగింది. కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన యశ్వంత్, మరో 15 మంది యువకులు మృతుని ఇంటి వద్దకు వచ్చి దాడి చేశారు. మణికంఠకు తలకు తీవ్ర గాయాలు కావటంతో రాత్రి ఒంటిగంట సమయంలో కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అనంతరం ఇంటికి చేరుకున్న మణికంఠ కొద్దిసేపటికి మృతి చెందాడు. ఉదయం ఇంట్లోని వాష్ రూమ్‌లోకి వెళ్లి ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో తలుపులు పగలగొట్టిన కుటుంబ సభ్యులు అప్పటికే మణికంఠ మృతి చెందినట్లు చెబుతున్నారు. మంగళవారం మృతదేహంతో పాటు లాలాపేట పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ధర్నా చేశారు. మతదేహాన్ని పోలీసులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఆస్పత్రిలో వైద్యం తర్వాత ఇంటికి వెళ్లిన మణికంఠ రక్తస్రావం జరిగే మరణించాడా? లేదా ఆత్మహత్య చేసుకున్నాడా? అనే కోణంలో లాలాపేట సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతోంది.

రైతులకు సాయంపై మీనమేషాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని, పైర్లు ప్రాథమిక ముంపునకు గురైతే కేంద్ర ప్రభుత్వం పరిహారం మంజూరు చేయలేదని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులు పంటను కోల్పోయి ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారు. పైర్లు నీట మునిగిన తరువాత పైర్లు నిలదొక్కుకోవడానికి యూరియాతో పాటు వివిధ రకాల ఎరువులను వాడాలని వ్యవసాయశాఖ అధికారులే సూచించారు. కానీ ఆశించిన ప్రయోజనం దక్కలేదు.

కృష్ణా పశ్చిమ డెల్టాలో తొలి పంటగా వరి సాగు, రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది తెనాలి డివిజన్‌లోని కొల్లిపర, దుగ్గిరాల, పెదకాకాని, మంగళగిరి, చేబ్రోలు, తదితర మండలాల్లో ఆగస్టులో అధిక వర్షాలకు పైరు నీట మునిగి ఎందుకు పనికిరాకుండా పోయింది. గుంటూరు ఛానల్‌కు గండ్లు పడటంతో నష్టం మరింత పెరిగింది. అయితే రాష్ట్ర మంత్రి వర్గంలో కీలకంగా ఉన్న నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, సీనియర్ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ఈ అంశాన్ని ఇప్పటి వరకు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి కనీసం తమకు కొంతైనా సాయం అందించలేకపోయారనే అసంతృప్తి రైతుల్లో నెలకొంది. ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ఈ అంశంపై పలుమార్లు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడినా ప్రయోజనం దక్కలేదు.

గత ప్రభుత్వం కంటే అదనంగా యూరియా సరఫరా

జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

ప్రజాశక్తి - వినుకొండ


విలేకర్లతో మాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

యూరియా కొరత వైసిపి కుట్ర మాత్రమేనని జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు విమర్శించారు. మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో 2022-23 ఖరీఫ్ సీజన్‌లో పల్నాడు జిల్లాకు 3,90,800 పైచిలుకు బస్తాలు, 2023-24లో 4,76,00 బస్తాలు మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25లో 5.30 లక్షల బస్తాల యూరియా పంపిణీ చేశామని, 2025-26కి గాను ఇప్పటివరకు 6.73 లక్షల బస్తాలు సరఫరా అయ్యిందని చెప్పారు. ఇప్పుడు మరో 75 వేల బస్తాల యూరియా రావడానికి సిద్ధంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మణాయుడు శావల్యాపురం మండలానికి 20 టన్నులే ఇచ్చారని మాట్లాడుతున్నారని, కానీ అక్కడి ఇప్పటివరకు 272 టన్నులు (6 వేల బస్తాలు) ఇచ్చామని అన్నారు. బ్రహ్మనాయుడు సొంతూరు వేల్పూరుకు 2900 బస్తాలిచ్చామన్నారు. రైతుల సంక్షేమం, పథకాలు, రాయితీలపై వైసిపి అయిదేళ్లు, కూటమి 14 నెలల పాలనపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. సమావేశంలో శావల్యాపురం సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం, పెసల వెంకటనారాయణ, టిడిపి బొల్లాపల్లి మండలం అధ్యక్షులు హనుమాన్ నాయక్, వినుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాలింగ్ రాజు, నరేంద్ర పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులపై కులం పేరుతో దూషణ, దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్ఘాటించారు. కొద్దిసేపటికి ధర్నా వద్దకు ఎస్ఐ మీర్జా రావడంతో ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదు, నిందితులపై చర్యలకు హామీనివ్వ డంతో ధర్నా ముగిసింది. తొలుత దాడిని నిరసిస్తూ తెల్లవారుజామున 5.30 గంటలకు స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా చేశారు. దాడిలో గాయపడిన పిచ్చమ్మను పరామర్శించారు. కెవిపిఎస్ నాయకులు ఎస్.నీలాంబరం, బి.సాంబయ్య, యూనియన్ నాయ కులు ఆదిలక్ష్మి, కె.ఆనంద్, కె.రామారావు, వి.ఆవాజ్, రాజకుమారి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

(మొదటి పేజీ తరువాయి)

12వ పిఆర్‌సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వకపోగా, రూ.వేలాది కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారంతోపాటు ఉపాధ్యాయులు స్వేచ్ఛా యుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితు లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై యుటియఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంతా జయప్రదం చేయాలని కోరారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఖాసింపీరా, నాయకులు ఎం.రవిబాబు, ఎ.భాగేశ్వరీదేవి, జి.విజయ సారధి, తిరుపతిస్వామి, జి.ఆంజనేయులు, ఎన్.సుందరరావు, రవి చంద్రశేఖర్, ఎల్.పూర్ణచంద్రరావు, వై.శ్రీనివాసరావు, లింగారావు, రామాంజనేయులు, జి.వెంకటేశ్వరరావు, డి.కోటేశ్వరరావు, మూర్తి, టి.నాగరాజు పాల్గొన్నారు.

ముగిసిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల క్రీడలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల స్టేట్ స్పోర్ట్స్ మీట్ - 2025 మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో 28 ఏకలవ్య పాఠశాలల నుంచి 600 మంది బాలికలు, 692 మంది బాలురు పాల్గొన్నారు. మొదటి మూడ్రోజులు బాలికలకు తర్వాత మూడు రోజులు బాలురకు క్రీడలు నిర్వహించారు. ప్రత్యేక అతిథులుగా మన రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ట్రైబల్ వెల్ఫేర్, మల్లికార్జున నాయక్, డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ సదా భార్గవి, సెక్రటరీ గురుకులం గౌతమి పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపినవారిని జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. వీరు ఒడిశాలోని రూర్కెలలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా పోటీల్లో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి పతకాలను ప్రదానం చేశారు. అండర్-14 ఓవరాల్ ఛాంపియన్‌గా దుంబ్రిగుడ క్రీడాకారుడు, అండర్-19లో చింతూరు క్రీడాకారుడు నిలిచారు.



విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు - రూ.4.37 లక్షల అపరాధ రుసుం

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, సిఆర్‌డిఎ సర్కిల్ ఆపరేషన్ విభాగ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ సెక్షన్ పరిధిలోని ఆత్మకూరు, చినకాకాని, చినవడ్లపూడి, కాజ, కొత్తపాలెం, నూతక్కి పెదవడ్లపూడిలో మంగళవారం తనిఖీలు చేపట్టినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (విజిలెన్స్)సిహెచ్ వెంకటేశ్వరరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జె.సంజీవరావు మంగళవారం తెలిపారు. 34 మంది అధికారులు, 102 మంది సిబ్బంది 34 బృందాలుగా ఏర్పడి 2641 సర్వీసులను తనిఖీ చేశామని, మీటరు లేకుండా నీరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఒకరికి, మీటర్ ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఒకరికి, అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఇద్దరికి, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్తు వాడుతున్న 29 మందికి కలిపి రూ.4.37లక్షల అపరాధ రుసుం విధించిచామని తెలిపారు. విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను 9440812263, 9440812360 నంబర్లకు నేరుగా గాని లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు

ఇంటి డాక్యుమెంట్ పోయినది

నేను చేబ్రోలు కోటేశ్వరరావు S/o (లేటు) చేబ్రోలు జేమ్స్‌రావు, నివాసం డోర్ నెం.10-1-17/1, తిలక్‌రోడ్డు, చెంచుపేట, పవర్ ఆఫీసు దగ్గర, తెనాలి. నా తల్లిగారు అయిన చేబ్రోలు మార్తమ్మ వరఫ్ తులశమ్మ గారికి చెందిన తెనాలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన రేకుల షెడ్డు, ఇంటి డాక్యుమెంట్ నెం. 4399/1983. సర్వే నెం. 12/ఎ, 232 చదరపు గజముల స్థలం డాక్యుమెంటు జిరాక్స్ తీయించుకొనుటకు చెంచుపేట వెళుతుండగా, చెంచుపేట దగ్గర్లో బండి మీద నుండి పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నెంబర్‌కి సమాచారం ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.

చేబ్రోలు కోటేశ్వరరావు,
సెల్ : **99892 39828**

ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 73/2025 in O.S. 261/2021

బిట్వీన్ :
గుత్తికొండ శ్రీరామమూర్తి .... డి.హెచ్.ఆర్.
మధ్య
యలవర్తి అలివేలు మంగమ్మ వగైరాలు .... జెడిఆర్‌లు
టు

1వ జెడిఆర్ :
యలవర్తి అలివేలు మంగమ్మ, భర్త: గోపీచంద్, కేరాఫ్, గాలి వెంకటబాబు @ బాబీ, మెయిన్‌రోడ్డు, కంచర్లపాలెం గ్రామం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా.

2వ జెడిఆర్ :
యలవర్తి పూర్ణకుమారి, భర్త: లేటు వెంకటకృష్ణ ప్రసాద్, డోర్ నెం. 20-5-2/ఎ, రామలింగయ్య స్ట్రీట్, బోస్‌రోడ్డు, సత్యనారాయణ పార్కు దగ్గర, తెనాలి, గుంటూరుజిల్లా.

3వ జెడిఆర్ :
యలవర్తి లక్ష్మీసుధ, తండ్రి : లేటు వెంకట కృష్ణప్రసాద్, డోర్ నెం. 20-5-2/ఎ, రామలింగయ్య స్ట్రీట్, బోస్‌రోడ్డు, సత్యనారాయణ పార్కు దగ్గర, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 25-9-2025వ తేదీకి వాయిదా వేసి వున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారిఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 25-9-2025

ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్,
కమ్మెల దుర్గాప్రసాద్
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాదులు,
తెనాలి. సెల్ : 9849182078

నోటిసు ప్రకటన

మహా రాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

OS 895/2022 I A 329/2025.

పిటిషనరు : స్వర్ణ పరిపూర్ణమ్మ (వాది)
VS
రెస్పాండెంట్లు :
షేక్ బదురున్నిసా (died) వగైరా.
To
R4 శ్రీ షేక్ అమీర్ S/o ఉస్మాన్ సాహెబ్ బ్లాక్ No.112nd ఫ్లోర్ ప్లాట్ No. 54, ఎన్టీఆర్ tidco హౌసెస్, జగ్గడి గుంటపాలెం, వైకుంఠపురం దగ్గర, తెనాలి.
R7 షేక్ జమిల్లా, W/o కరీముల్లా D/o సంషేర్‌అలీ, డోర్ నెంబర్ 10-7-42 కోగంటి శివయ్య స్కూలు వెనుక, తెనాలి

ఈ నెంబరు దావాలో 1వ ప్రతివాది చనిపోయి నందున వారసులు గా 2వ రెస్పాండెట్‌తో పాటు IA 329/2025 పిటిషను లోని 3 to 7 రెస్పాండెంట్లను వారసులు గా 2 వ రెస్పాండెంట్-2 వ ప్రతివాదితో పాటు దావాలో 3 to 7 ప్రతివాదులుగా చేర్పించమని కోరుచు పిటిషనరు IA 329/2025 పిటిషను దాఖాలు చేసినందున మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు ది. 06-10-2025 తేదికి వాయిదా వేసినారు గాన మీరు స్వయముగా గానీ లేక మీ అడ్వకేట్ గారి ద్వారా గానీ ఉదయం 10-30 నిముషముల తర్వాత కోర్టు లో పిలచినప్పుడు హాజరై మీ అక్షేపణలు తెలుపుకోవలెను లేనియడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

కోగంటి శివ శంకర రావు
పిటిషనరు-వాది తరపు అడ్వకేట్,
తెనాలి **తెనాలి.**
ది. -09-2025

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం. 87/2024 ఇన్ ఒ.యస్.నెం.445/2022

బిట్వీన్:
చుక్కా నాగమ్మ. ...డి.హెచ్.ఆర్.
మరియు
కోలపల్లి నరేష్ ...జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి.లో యిస్తిహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు **ది.26-09-2025**కి వాయిదా వేసినారు.కావుల వేలంలో పాల్గొనదలచిన వారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

Schedule: Guntur Dt., Tenali Sub. Dt., Tenali(Md), Burripalem(V),1st Block, D.No.1-107, D.No.185/7 an extent of 338.8Sq.Yds. of site and therein Acc sheet shed is bounded by within the following boundaries, **East:** Panchayat Bazar, **South:** Site of Vadlamanu Sundara Rao, **West:** Site of Vogirala Koti Lingam, **North:** Site of P. Adi Lakshmi Within these boundaries an extent of 338.8 Sq.Yds of site and there in acc shed

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.హెచ్.ఆర్ విలువ రూ.10,00,000/-
అమీనా విలువ రూ.22,00,000/-
వేలం వాయిదా ది.26-09-2025
ఫర్‌దర్ హియరింగ్ :03-10-2025

నోట్: ఇ.సి. దాఖలా 2వ సీరియల్ నెంబర్‌లో తెలిపిన జె.డి.ఆర్. అయిన కోలపల్లి నరేష్ ది.06-10-2022వ తేదిన అంబటి సుబ్బారెడ్డి గారి పేరుతో రిజిష్టరు చేసిన దస్తావేజు చెల్లనేరదు. ది.01-10-2022వ తేదిన ఈ నెంబరు డి.హెచ్.ఆర్. ఐ.ఏ. నెం.174/2022న షెడ్యూలు ఆస్తిని జప్తుచేసిన దరిమిలా సదరు జప్తు ఖాయమైనందున సదరు విక్రయమునకు లోబడనవస రము లేదు.కావున ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

జె. శివరామ కుమార్, డి.హెచ్.ఆర్. తరపున అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా. సెల్: 90003 50009

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
పర్చూరు

OS No : 245/2015

వెంగలశెట్టి సాంబశివరావు .... వాది
V/s
వెంగలశెట్టి వెంకయ్య మరియు ఇతరులు
..... ప్రతివాదులు

To
D11) శంగలశెట్టి నాగమణి ,
W/o లేటు శ్రీనివాసరావు
D16) శంగలశెట్టి శ్రీనివాసరావు
W/o లేటు వెంకటేశ్వరరావు.
D17) శంగలశెట్టి కుమారి
W/o లేటు వెంకటేశ్వరరావు
D18) శంగలశెట్టి నాగలక్ష్మి
W/o లేటు వెంకటేశ్వరరావు.
R/o రాజీవ్ గాంధీ నగర్
10th లైన్ , కళాకారుల కాలనీ 3rd లైన్ ,
గుంటూరు, గుంటూరు జిల్లా .

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపినను చేర నందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది:12-09-2025న ఉదయం 10:30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమునందు దావాను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 12-09-2025

ఇట్లు
చాగంటి సుబ్బారావు
న్యాయవాది ,పర్చూరు.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

E.P. NO. 29/2025

బిట్వీన్ :
సూర్యదేవర ఆదినారాయణ .... D.Hr.
మరియు
పొట్ల సతీష్ ....J.Dr.
టు :
పొట్ల సతీష్, తండ్రి : వెంకటేశ్వరరావు, వయస్సు 37 సం॥లు, నివాసం : డోర్ నెం. 2-213, వీరాపురం గ్రామం, పిడుగురాళ్ల మండలం, పల్నాడుజిల్లా.

ఈ పైన తెలిపిన ఇ.పి.లో J.Dr. ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ J.Dr. ఇ.పి. నోటీసులను దురుద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన J.Dr. కి ఈ ఇ.పి. నోటీసులు ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసిన J.Dr. హాజరు నిమిత్తం ఈ ఇ.పి.ని తేది 16-9-2025నకు వాయిదా వేసినారు. కావున మీరు ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై ఇ.పి.లో మీ ఆక్షేపణలను తెలియజేయగలరు. లేనియెడల పై ఇ.పి.ని మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
మాదాసు వెంకటేశ్వరరావు, ఎల్ఎల్.బి.,
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.-5224413.
సెల్ నెం. **9908464246**

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

E.P. NO. 30/2025

బిట్వీన్ :
యనాల మాధవ కృష్ణ .... D.Hr.
మరియు
పొట్ల సతీష్ ....J.Dr.
టు :
పొట్ల సతీష్, తండ్రి : వెంకటేశ్వరరావు, వయస్సు 37 సం॥లు, నివాసం : డోర్ నెం. 2-213, వీరాపురం గ్రామం, పిడుగురాళ్ల మండలం, పల్నాడుజిల్లా.

ఈ పైన తెలిపిన ఇ.పి.లో J.Dr. ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ J.Dr. ఇ.పి. నోటీసులను దురుద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన J.Dr. కి ఈ ఇ.పి. నోటీసులు ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసిన J.Dr. హాజరు నిమిత్తం ఈ ఇ.పి.ని తేది 16-9-2025నకు వాయిదా వేసినారు. కావున మీరు ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై ఇ.పి.లో మీ ఆక్షేపణలను తెలియజేయగలరు. లేనియెడల పై ఇ.పి.ని మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
మాదాసు వెంకటేశ్వరరావు, ఎల్ఎల్.బి.,
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.-5224413.
సెల్ నెం. **9908464246**

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P.No.1593/2012 and I.A.No.1339/2024, I.A. No.404/2018

బిట్వీన్:
షేక్ మక్బూల్ (Shaik Maqbul) ... పిటీషనరు
మరియు
కె.ప్రమీలా వగైరాలు ...రెస్పాండెంట్లు
టు,
R1 : కె.ప్రమీలా, భర్త.మల్లికార్జున రావు, నివాసం. వెంకట కృష్ణాపురం, నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
(ఆటో ఓనర్, AP 07 TU 0340)

పై నెంబరు ఒ.పి.లో మరియు సదరు ఒ.పి.లోని ఐ.ఎ.నెంబర్లు 1339/2024 మరియు 404/2018 పిటీషనులలో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.24-09-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉదయం 10-30గం.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:24-09-2025

వింత రవి సంజీవరెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION) GUNTUR

O.S No.675 /2023 and I.A.No.404/2023

Between:
Ella Kartheak Ravi Simha
.... Plaintiff (Petitioner)
And
Tadiboyina Omkar & Others
.... Defendants (Respondents)
To,
D-3(R-3): Navuri Jonathon Samuel S/o. N.L. Joseph, R/o. D.No.- 10-89-13, Indira Nagar,Yanadhi Colony, Chenchu peta,Tenali, Guntur Dist. □ 522202.

పై నెంబరు దావా ఒ.యస్.675/2023లో 3వ ప్రతివాది మరియు సదరు దావా లోని ఐ.ఎ.నెం. 404/2023 ఇన్ ఒ.యస్.నెం.675/2023 పిటీషను లో 3వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు/నోటీసులు పంపించినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు/నోటీసులు తెలియజేయమని ది. 22-10-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు దావా మరియు పిటీషను మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది.22-10-2025

చావా నాగేశ్వరరావు,
వాది(పిటీషనరు)తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT RANGAREDDY

O.S. No. 924 0F 2015

Between:
M/s. Gati Kintetsu Express Pvt. Ltd .
..Plaintiff
AND
Mr. Dil Bahadur Pun & Ors
...Defendnats
To
D4- Ms T Revathi, D/o T. Ramana, Age: 35 years, Occ: Pvt employee, R/o 25-4-11, Adpavari street, Guntur, Andhra Pradesh - 522 003

Please take notice that the above-named Plaintiff has filed the above suit for Recovery of Money vide O.S. No. 924 of 2015 before the Hon'ble III Additional District Judge, Ranga Reddy District at L B Nagar against the Defendants herein. The said case is pending before the above Hon'ble Court and has been posted to **9-10-2025.** Therefore, the above Defendants shall appear before the said Hon'ble Court on the above said date at **10:30** AM either in person or through Pleader. Otherwise, the matter will be decided ex-parte.

// BY ORDER OF THE COURT //

N. AARTI
ADVOCATE
Office M/s. Karavadi & Co., 204, Shangril Plaza, Road no. 2, banjara hills, Hyderabad - 500034

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, CHILAKALURIPET

I.A. No. 2790/2024 in O.S. No. 289/2024

బిట్వీన్:
పేర్ని సామ్రాజ్యం రిప్ బై జి.పి.ఎ. ఏజెంట్
మానం శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 64 సం॥లు, నివాసం : డోర్ నెం. 9-509/1, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా ..... వాది
ఎదిరి
అంబటి అలివేలు నాగ జయవల్లి మరియు
5 ఇతరులు ... ప్రతివాదులు
డి5 : అంబటి నవీన్, తండ్రి : లేటు సంజీవరావు, హిందూ, నివాసం : శ్రీరామ రెసిడెన్సీ, ప్లాట్‌నెం. 402. 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, గుంటూరుజిల్లా.

చిలకలూరిపేట అడిషనల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల దావా మరియు జప్తు పిటీషన్‌లలో శ్రీ కోర్టువారు 5వ ప్రతివాదైన మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డర్ ప్రకారం ది. 19-9-2025 ఉదయం 10-30 గం.లకు 5వ ప్రతివాదైన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా కాని, శ్రీ కోర్టువారి ముందుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేస్తున్నాము.

శ్రీ కోర్టువారి ఆదేశానుసారం
వాయిదా : 19-9-2025
స్థలం : చిలకలూరిపేట

డి.వి.నాగరాజు,
వాది తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : **9849361677**

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, CHILAKALURIPET

I.A. No. 2793 / 2024 in O.S. No. 287/2024

బిట్వీన్:
పేర్ని లక్ష్మీరాజ్యం రిప్ బై జి.పి.ఎ. ఏజెంట్
మానం శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 64 సం॥లు, నివాసం : డోర్ నెం. 9-509/1, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా ..... వాది
ఎదిరి
అంబటి అలివేలు నాగ జయవల్లి మరియు
5 ఇతరులు ... ప్రతివాదులు
డి5 : అంబటి నవీన్, తండ్రి : లేటు సంజీవరావు, హిందూ, నివాసం : శ్రీరామ రెసిడెన్సీ, ప్లాట్‌నెం. 402. 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, గుంటూరుజిల్లా.

చిలకలూరిపేట అడిషనల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల దావా మరియు జప్తు పిటీషన్‌లలో శ్రీ కోర్టువారు 5వ ప్రతివాదైన మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డర్ ప్రకారం ది. 19-9-2025 ఉదయం 10-30 గం.లకు 5వ ప్రతివాదైన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా కాని, శ్రీ కోర్టువారి ముందుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేస్తున్నాము.

శ్రీ కోర్టువారి ఆదేశానుసారం
వాయిదా : 19-9-2025
స్థలం : చిలకలూరిపేట

డి.వి.నాగరాజు,
వాది తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : **9849361677**

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, CHILAKALURIPET

I.A. No. 2786/2024 in O.S. No. 288/2024

బిట్వీన్:
మానం మణి శ్రీకాంత్ రిప్ బై జి.పి.ఎ. ఏజెంట్
మానం శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 64 సం॥లు, నివాసం : డోర్ నెం. 9-509/1, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా ..... వాది
ఎదిరి
అంబటి అలివేలు నాగ జయవల్లి మరియు
5 ఇతరులు ... ప్రతివాదులు
డి5 : అంబటి నవీన్, తండ్రి : లేటు సంజీవరావు, హిందూ, నివాసం : శ్రీరామ రెసిడెన్సీ, ప్లాట్‌నెం. 402. 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, గుంటూరుజిల్లా.

చిలకలూరిపేట అడిషనల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల దావా మరియు జప్తు పిటీషన్‌లలో శ్రీ కోర్టువారు 5వ ప్రతివాదైన మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డర్ ప్రకారం ది. 19-9-2025 ఉదయం 10-30 గం.లకు 5వ ప్రతివాదైన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా కాని, శ్రీ కోర్టువారి ముందుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేస్తున్నాము.

శ్రీ కోర్టువారి ఆదేశానుసారం
వాయిదా : 19-9-2025
స్థలం : చిలకలూరిపేట

డి.వి.నాగరాజు,
వాది తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : **9849361677**

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, CHILAKALURIPET

I.A. No. 2796/2024 in O.S. No. 290/2024

బిట్వీన్:
మానం శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 64 సం॥లు, నివాసం : డోర్ నెం. 9-509/1, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా ..... వాది
ఎదిరి
అంబటి అలివేలు నాగ జయవల్లి మరియు
5 ఇతరులు ... ప్రతివాదులు
డి5 : అంబటి నవీన్, తండ్రి : లేటు సంజీవరావు, హిందూ, నివాసం : శ్రీరామ రెసిడెన్సీ, ప్లాట్‌నెం. 402. 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, గుంటూరుజిల్లా.

చిలకలూరిపేట అడిషనల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల దావా మరియు జప్తు పిటీషన్‌లలో శ్రీ కోర్టువారు 5వ ప్రతివాదైన మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డర్ ప్రకారం ది. 19-9-2025 ఉదయం 10-30 గం.లకు 5వ ప్రతివాదైన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా కాని, శ్రీ కోర్టువారి ముందుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేస్తున్నాము.

శ్రీ కోర్టువారి ఆదేశానుసారం
వాయిదా : 19-9-2025
స్థలం : చిలకలూరిపేట

డి.వి.నాగరాజు,
వాది తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : **9849361677**

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, CHILAKALURIPET

I.A. No. 2799/2024 in O.S. No. 291/2024

బిట్వీన్:
మానం వెంకట క్రిష్ణ చైతన్య రిప్ బై జి.పి.ఎ. ఏజెంట్
మానం శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 64 సం॥లు, నివాసం : డోర్ నెం. 9-509/1, సి.ఆర్. కాలనీ, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా ..... వాది
ఎదిరి
అంబటి అలివేలు నాగ జయవల్లి మరియు
5 ఇతరులు ... ప్రతివాదులు
డి5 : అంబటి నవీన్, తండ్రి : లేటు సంజీవరావు, హిందూ, నివాసం : శ్రీరామ రెసిడెన్సీ, ప్లాట్‌నెం. 402. 3వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, గుంటూరుజిల్లా.

చిలకలూరిపేట అడిషనల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు గల దావా మరియు జప్తు పిటీషన్‌లలో శ్రీ కోర్టువారు 5వ ప్రతివాదైన మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డర్ ప్రకారం ది. 19-9-2025 ఉదయం 10-30 గం.లకు 5వ ప్రతివాదైన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా కాని, శ్రీ కోర్టువారి ముందుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేస్తున్నాము.

శ్రీ కోర్టువారి ఆదేశానుసారం
వాయిదా : 19-9-2025
స్థలం : చిలకలూరిపేట

డి.వి.నాగరాజు,
వాది తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : **9849361677**



నానో యూరియాతో ఎక్కువ ఉపయోగం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండలం లోని పెట్లురివారిపాలెం, కాకాని గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు మంగళవారం పర్యటించారు. రైతులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించాలన్నారు. ఎరువులు, యూరియా వినియోగంపై గ్రామ స్థాయిలో అవగాహన కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో గ్రామ స్థాయిలో పర్యటించి ఎరువుల పరిస్థితిపై నివేదికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై రైతులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుండి 17 వేల మెట్రిక్ టన్నులు యూరియా అనుమతి లభించిందని, త్వరలో రైతుల అవసరాలకు తగిన విధంగా సరఫరా అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ టివి.కృష్ణకుమారి, సహాయ వ్యవసాయ సంచాలకులు కెవి. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, తహశీల్దార్ వేణు గోపాలరావు, వ్యవసాయ విస్తరణ అధికారి కె.బ్రహ్మయ్య, శేషు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక జిడిసిఎంఎస్‌లో ఎరువుల అమ్మకాన్ని మండల ప్రత్యేకాధికారి ఎం.నవీన్ కుమార్, తహశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్, మండల వ్యవసాయాధికారి పి.నరసింహారావు మంగళవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత లేదని, రైతుసేవా కేంద్రాల్లోనూ అందిస్తామని, అవసరం మేరకు ఇంకా వస్తుందని చెప్పారు. అపోహలతో భయపడి ఎక్కువ యూరియా కొనుగోలు చేసి దాచుకోవాల్సిన అవసరం లేదన్నారు. పైర్లకు వాడాల్సిన మోతాదు కంటే ఎక్కువ యూరియా వాడటం వలన చీడపీడల బెడద పెరుగుతదన్నారు. వరికి నాట్లు వేసేటప్పుడు ఎకరాకునికి 35 కేజీలు, నెల తర్వాత 35 కేజీలు, రెండు నెలలకు 35 కేజీల మోతాదు సరిపోతుందని వివరించారు. రెండవ సారి, మూడవ సారి యూరియా బస్తాల బదులు నానో యూరియా ఎకరాకిని అరలీటరు చొప్పున పిచికారి చేసుకుంటే మంచి దిగుబడులతో పాటు భూమి, నీరు, వాయు కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు. యూరియా బస్తాల ద్వారా వేసినది 30 శాతం మాత్రమే మొక్క ఉపయోగించుకుంటుందని, అదే నానో యూరియాను వాడితే 80 శాతం వరకు మొక్క ఉపయోగించుకుంటుందని తెలిపారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండ్రముట్ల, ఈపూరులో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఐ.వెంకట్రావు మంగళవారం తనిఖీ చేశారు. కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా కొరత లేదని, రైతులు అవసరమేరకే ఉపయోగించుకోవాలని, ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపి ఉపయోగించాలని రైతులకు సూచించారు. తనిఖీల్లో ఏవో ఆర్.రామారావు, ఉద్యాన శాఖ అధికారి నబి రసూల్ పాల్గొన్నారు.



కౌలురైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- ఆత్మహత్య చేసుకున్న కోటేశ్వరరావుకు రైతు, కౌలురైతు సంఘాల నివాళి
- రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్

ప్రజాశక్తి-ముప్పాళ్ల



నివాళులర్పిస్తున్న వై.రాధాకృష్ణ, మహేష్, బాలకృష్ణ తదితరులు

మండలంలోని మాదలలో ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు యర్రంశెట్టి కోటేశ్వరరావు మృతదేహాన్ని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు పి.మహేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, నాయకులు జాలయ్య, కె.సాంబశివరావు తదితరులు మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.రాధాకృష్ణ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న యర్రంశెట్టి కోటేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారని, గతేడాదే కుమార్తె వివాహం చేయగా కుమారుడు జలంధర్‌లో బీ.టెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడని చెప్పారు. 14 ఎకరాల వరి, నాలుగెకరాల పత్తి, మూడెకరాలు మిర్చి వేసిన కోటేశ్వరరావుకు సొంతపొలం రెండెకరాలు ఉండగా సాగు పెట్టుబడుల కోసం సొసైటీలో అప్పులు, బంగారం తాకట్టు పెట్టి బ్యాంకులో రుణాలు తీసుకున్నారని, ప్రైవేట్ వ్యక్తుల వద్దా అప్పులున్నాయని తెలిపారు. సాగు ఖర్చులు భారం, కుటుంబ జీవనం, పిల్లల చదువులకు డబ్బు అవసరాలు అన్నీ కలిపి కోటేశ్వరరావును తీవ్ర ఒత్తిడికి, ఆత్మహత్యకు పురికొల్పాయని ఆవేదన వెలిబుచ్చారు. కౌలురైతుల రక్షణకు ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని, రుణాల మాఫీతోపాటు వారికి గుర్తింపు కార్డులిచ్చి అన్నదాత సుఖీభవ, ఇతర రైతుపథకాలన్నీ వారికే వర్తింపజేయాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఏడాది కాలంలో పల్నాడులో ప్రభుత్వం గుర్తించిన రైతు, కౌలురైతు ఆత్మహత్యలే 30 ఉన్నాయని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు గతంలోనే ప్రభుత్వం రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని అన్నారు. గతంలో ఆర్థిక సాయం అందించిన పవన్‌కల్యాణ్ ఇప్పుడు పట్టించుకోపోవడం బాధాకరమన్నారు. మృతుల భార్యలకు కనీసం వితంతు పింఛనైనా మంజూరు చేయలేదని, వీటిపై ప్రభుత్వం సత్వరం స్పందించాలని కోరారు.

మూడు గురుకులాల్లో నీట్, ఐఐటి అకాడమీలు

స్వాంతన పథకం పేరుతో ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సాయం : జెడి రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి

ఎస్సీ గురుకులాల్లోని విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లతో 'స్వాంతన' పథకాన్ని అమలు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ డైరెక్టర్ పి.రాజ్యలక్ష్మి తెలిపారు. విద్యార్థులు అనారోగ్యంతో మరణిస్తే రూ.3 లక్షలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతుంటే రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు చెప్పారు. మండలంలోని రామకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం, బాలుర గురుకుల విద్యాలయాలను ఆమె మంగళవారం సందర్శించారు. వంటగదులు, మెస్, డైనింగ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. ఆరో ప్లాంట్‌ను తనిఖీ చేశారు. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులను పరిశీలించి మెను గురించి వాకబు చేశారు. రికార్డులను తనిఖీ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవితక్కెళ్లపాడు, కర్నూలు జిల్లా చిన్న టేకూరు గురుకుల విద్యాలయాల్లో ఐఐటి, నీట్ అకాడమీ ఏర్పాటు చేసి విద్యార్థులకు కోచింగ్ ఇస్తున్నామని చెప్పారు. గతేడాది ఐఐటిలో 11 మంది, నీట్‌లో 55 మంది సీట్లు సాధించారని తెలిపారు. నీటిలో సీట్లు సాధించిన ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఏర్పాటు కోసం 15 ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 14 గురుకుల విద్యాలయాలను మోడల్ విద్యాలయాలుగా మారుస్తున్నట్లు తెలిపారు.



సాగర్‌కు తగ్గిన ప్రవాహం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గింది. దీంతో సాగర్ ప్రాజెక్ట్ 2 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర వరకు మాత్రమే ఎత్తి 16012 క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ నుండి 9700 క్యూసెక్కులు, ఎడమ కాల్వ నుండి 9349, ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి 33739, ఎస్ఎల్‌బిసి 2400, వరద కాల్వ 300, మొత్తం 71500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590.00 అడుగులు, నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 589.10 అడుగుల వద్ద ఉంది. ఇది 309.3558 టీఎంసీలకు సమానం.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లు ఎంపిక రొంపిచర్ల జడ్పీ హైస్కూల్ ఆవరణంలో జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి సుమారు 175 మంది హాజరయ్యారు. బాలుర విభాగంలో స్థానిక సెయింట్ ఆన్స్ విద్యార్థులు మత్తే భూపేంద్ర కుమార్, అందుగుల అగస్త్య ఆనంద్, యశ్వంత్ కుమార్, స్టాండ్‌బైగా శ్రీహరి, బాలికల విభాగంలో మత్తే విజయలక్ష్మి ఎంపికయ్యారు. అక్టోబర్‌లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో వీరు పాల్గొంటారు. ఎంపికైన వారిని స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ బాగా ఆడాలని, జాతీయస్థాయిలో కూడా ఎంపికవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, సంతోష్, పిఇటి మత్తే కుమార్, వెంకటేష్, రత్న ప్రకాష్, వినేష్, చౌర రాజు, వరప్రసాద్, ప్రతాప్, నాగేశ్వరరావు, శ్రీను, మధురవాణి, అనూష, సబితా, మెర్సి, శ్రీదేవి, వర్షిని పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, పథకాల అమలు కోసం

15న లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-సత్తెనపల్లి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్మికులు, నాయకులు

ఎన్నికల హామీ మేరకు భవన నిర్మాణం కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు అవ్వారు ప్రసాద్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన విజయవాడలోని రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక గార్లపాడు బస్టాండ్ సెంటర్లో వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల పైగా భవననిర్మాణ కార్మికులు ఉండగా 18 లక్షలకు పైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలవుతున్నా గత వైసిపి ప్రభుత్వం పథకాల అమలును నిలిపేస్తూ మెమో 1214ను జారీ చేసిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలకు అదనంగా ఈ కాలంలో అనేక కొత్త సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో మెమో 1214ను రద్దుచేసి వెంటనే వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో చేపట్టే ముట్టడిని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కోట ఆంజనేయులు, నాయకులు జి.సాల్మన్‌రాజు, సిఐటియు నాయకులు ఆర్.పురుషోత్తం, ఎం.హరిపోతురాజు, కార్మికులు పాల్గొన్నారు.

రెండునెలలుగా జీతాలివ్వకుంటే బతికేదెట్లా..!

తుళ్లూరు, వెలగపూడిలో పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

జీతాల చెల్లింపులో జాప్యంపై రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు, వెలగపూడిలో మంగళవారం పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులు నినాదాలు చేశారు. తుళ్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ, రాజధానిలో పారిశుధ్య కార్మికుల నిరసన కార్యక్రమం రెండవ రోజుకి చేరిందన్నారు. సోమవారం నుంచి పని విరామ సమయంలో కార్మికులు నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. కార్మికుల సమస్యల పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. మూడవ నెల గడుస్తున్నా ఇప్పటివరకు జీతాలు చెల్లించకుండా ఆకలితో వారి కడుపులు కాల్చడం ప్రభుత్వానికి తగునా.. అని రవి ప్రశ్నించారు. తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి, రాజధాని ప్రజల ఆరోగ్యం కోసం, పర్యావరణాన్ని కాపాడుతున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించకుండా అధికారులు,ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని ప్రజలు గమనించాలని రవి కోరారు. ప్రతి నెల జీతాల కోసం రాజధాని పారిశుధ్య కార్మికులు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేస్తే తప్ప జీతాలు చెల్లించని దౌర్భాగ్యస్థితి రాజధానిలో నెలకొందని అన్నారు. గత 20 రోజుల క్రితం రాజధాని కార్మికుల పెండింగ్ జీతం చెల్లించాలని కోరుతూ తుళ్లూరు సి ఆర్ డి ఎ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో కార్మికులు అధికారులకు అర్జీ అందజేసినప్పటికీ ఈరోజు వరకు అతీ గతి లేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికంటే (గ్రీవెన్స్)ఇదేనా అని రవి ప్రశ్నించారు. రాష్ట్రమంతా పారిశుధ్య కార్మికులకు రూ 21 వేలు చెల్లిస్తూ, రాజధానిలో మాత్రం కేవలం రూ12 వేలతో సరిపెడుతూ, అవి కూడా ఏ నెలకానెల సక్రమంగా చెల్లించకుండా , నెలల తరబడి జీతాలను ఎందుకు పెండింగ్ లో పెడుతున్నారో అధికారులు సమాధానం చెప్పాలని రవి డిమాండ్ చేశారు. రెండు నెలల పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో దశలవారీగా కార్మికుల ఆందోళనలను రాజధానిలో ఉధృతం చేస్తామని రవి హెచ్చరించారు. రాజధాని పారిశుధ్య కార్మికులకు కూడా 36 జీవో ప్రకారం రూ. 21 వేలు జీతం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 12న చలో తుళ్లూరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా రవి తెలిపారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి కుంభా గోపిరాజు, నాయకులు లేళ్ల సుఖవేణి,ఎన్ వీర్లంకమ్మ, వి బుజ్జి, మేకల మేరీ, రజిని,జెట్టి లక్ష్మీ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.





కలెక్టరేట్‌లో ఆధునీకరించిన వీసీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్‌లో ఆధునీకరించిన వీడియో కాన్ఫరెన్స్ హాల్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి వీసీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన పీఏ సిస్టమ్, వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్, ఫర్నిచర్‌ను పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఏపీడబ్ల్యూఐఈడీసీ అనిల్‌కుమార్, కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్రరావు, కలక్టరేట్‌లోని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మంగళగిరిలో జస్ట్ బేక్ నూతన కేక్ షోరూం ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి

జస్ట్ బేక్ నూతన కేక్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగర పరిధిలో జస్ట్ బేక్ అనే ఆధునిక బేకరీ షోరూమ్‌ను కోటపాటి శ్రీనివాసరెడ్డి, సతీమణి కనకదుర్గ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వర్గాలు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రొప్రైటర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా 40 రకాల ప్రత్యేక కేకులు, 30 రకాల స్నాక్స్‌ను ఆకర్షణీయమైన కొత్త డిజైన్లతో తయారు చేసి అందించనున్నట్లు తెలిపారు. జస్ట్ బేక్‌లో డిజైనర్ కేక్ ప్రత్యేకమైనదిగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రతి సందర్భానికీ తగ్గట్టుగా ప్రత్యేక కేక్ డిజైన్లను ఆర్డర్ మేరకు సిద్ధం చేసే సదుపాయం కూడా కల్పిస్తున్నామని ఆయన వివరించారు.అలాగే వినియోగ దారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పదార్థాలతో తయారీ జరుగుతుందని, ఆధునిక బేకరీ ఉత్పత్తులు మంగళగిరి ప్రజలకు మరింత కొత్త రుచులను పరిచయం చేయబోతున్నామని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో 230 బ్రాంచ్ లు ఉన్నట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు జస్ట్ బేక్ ప్రారంభం మంగళగిరిలో కొత్త రుచుల అనుభవాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జస్ట్ బేక్ బ్రాంచ్ పార్ట్నర్ మన్నేటి రాధాకృష్ణ, జస్ట్ బేక్ కంపెనీ బిజినెస్ హెడ్ తాడి రాజేష్, తదితరులు పాల్గొన్నార

రోడ్లు, డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని ప్రధాన రహదారులు, రోడ్డు మార్జిన్లు, డ్రైన్లపై ఉన్న ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించి, మళ్లీ ఆక్రమణలు జరుగకుండా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులిశ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.సోమవారం నగరంలోని చుట్టుగుంట సెంటర్, నందివెలుగు రోడ్డు, యాదవ బజార్, బాలాజీ నగర్, బుడంపాడు ప్రాంతాలలో పర్యటించి ఆక్రమణలను, అభివద్ధి పనులు, పారిశుధ్య పనులపై అందిన ఫిర్యాదులను పరిశీలించారు. చుట్టుగుంట సెంటర్, నందివెలుగు రోడ్డు ప్రాంతాలల్లోని ప్రధాన రహదారుల్లో ఆక్రమణలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. డ్రైన్లకు వెనుక మాత్రమే వ్యాపారులు తమ వ్యాపారం నిర్వహించుకోవాలన్నారు. బాలాజీ నగర్, యాదవ్ బజార్ ప్రాంతాలలో పారిశుధ్యం నిర్వహణ పై అందిన ఫిర్యాదును నేరుగా పరిశీలించి, సదరు ప్రాంతాలలో డ్రైన్స్ బ్లాక్ అయి ఉండటం గమనించి, వెంటనే డ్రైన్ బ్లాక్‌లను శుభ్రం చేయించాలని ఆదేశించారు. బాలాజీ నగర్‌లో రోడ్లు లో లెవల్‌లో ఉండటం చూసి, అక్కడ నూతన సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మించటానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి, డి.ఈ.ఈ హనీఫ్, ఏ.ఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బాలాజీ నగర్‌లో డ్రైన్‌ను పరిశీలిస్తున్న

ఆప్కాస్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - మంగళగిరి

కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులను 60 సంవత్సరాలు నిండాయని తొలగించిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరిలో ఎంటిఎంసి కార్మికుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. రిటైర్ట్ అయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన చెప్పులు సబ్బులు నూనెలు పారలు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వటం లేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు గతంలో 17 రోజుల చేసిన సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికలను పర్మినెంట్ చేయాలని, వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాల నే తదితర డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ నెలలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు నిర్వహించనున్నట్లుగా తెలిపారు. ఆందోళనలలో భాగంగా నిరసనలు, ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు తదితర దశల వారి గా జరిగే ఆందోళన కార్యక్రమాల లో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని బాలాజీ కోరారు. కార్మిక వర్గానికి ఎల్లవేళలా అండదండగా నిలుస్తున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయని ఈసందర్భంగా 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే కార్మిక ప్రదర్శన, ర్యాలీ జయప్రదం చేయాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో క్షౌర వృత్తిదారుల సంఘం నాయకులు మున్నంగి చలపతిరావు, నాయకులు వెంకటేశ్వరమ్మ, కగ్గా కృష్ణ, వీరయ్య, మల్లేశ్వరి, హనుమంతరావు, నాగయ్య, దుర్గా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ



15న చలో విజయవాడకు తరలిరండి

ప్రజాశక్తి- తాడేపల్లి

అందమైన బహుళ అంతస్తులు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని మహానాడు, సుందరయ్య నగర్, పశ్చిమ కమిటీ ప్రాంత నిర్మాణ కార్మికుల విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు సిహెచ్ భుజంగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు సాధించు కోవటం భవనిర్మాణ కార్మికులకు ఎంతో ఉపయోగమని చెప్పారు. చలో విజయవాడ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ తాడేపల్లి ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికులకు సమస్యలు పరిష్కారానికి పనిచేస్తున్న ఏకైక కార్మిక సంఘం భవనిర్మాణ కార్మిక సంఘం అని, నిర్మాణ కార్మికుల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ,ఆందోళన చేసి ఈ ప్రాంతంలో భవనిర్మాణ కార్మికులకు అనేక రాయితీలు ఇప్పించామన్నారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్ భుజంగరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా కలిసి పనిచేయడం ద్వారా మరిన్ని ఫలితాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కోట బాబురావు, ఇస్మాయిల్, ఎన్ సాయి, డి సుధాకర్, వి శివ, ప్రభు, తిరుపతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో ఆలోచనలు జీవితాన్ని నిర్ధేశిస్తాయి

వివిఐటియూలో అవగాహన కార్యక్రమంలో ఐజీ రవికృష్ణ - మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - పెదకాకాని

మానవ జీవితంలో విద్యార్థి దశ అతి ప్రాముఖ్యమైనదని విద్యార్థి ఆలోచనలే తన జీవితాన్ని రూపు దిద్దుతాయని ఈగల్ టీం విభాగాధిపతి ఐజి ఆకే రవికృష్ణ అన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో వచ్చే దుష్పరిణామాలపై మంగళవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జీవితం అంటే ఛాయిస్ కాదని మనం తీసుకునే నిర్ణయాలపై మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఒక్కసారి అలవాటు అయితే వాటినుండి బయట పడటం చాలా కష్టంతో కూడిన అంశం అని అన్నారు. యువత తల్లి దండ్రుల మానసిక బాధను అర్థం చేసుకోవాలని వారి ఆకాంక్షల మేర మంచి భవిష్యత్తును కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ విభాగం ద్వారా అనేక ఆపరేషన్లు చేపట్టామని "ఆపరేషన్ సేవ్ క్యాంపస్"ను ప్రారంభించి విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు సంభందించిన కదలికలు గమనిస్తే 1972 నంబర్‌కు కాల్ చేసి తెలపాలని సూచించారు. మాన్యం ప్రాంతాలలో గంజాయి సాగును కట్టడిచేసి రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, ఉపాధి కల్పించామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లడుతూ డ్రగ్స్ కేసులలో ఎక్కువ శాతం 25సంవత్సరాలలోపు ముువత ఉండటం గమనార్హమని అన్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెడు స్నేహాలతో యువత మత్తుపదార్థాలకు బానిస అవుతందని వాటికి ఎంత దూరంగా ఉంటే వారి భవిష్యత్తు అంత ఉజ్వాలంగా ఉంటుందన్నారు. అనంతరం ఐజీ రవికృష్ణ, ఎస్పీ సతీష్ కుమార్‌లను వివిఐటియూ వీసీ ప్రొఫెసర్ కొడాలిరాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జురెడ్డి సత్కరించారు.



ప్రతిజ్ఞా కార్యక్రమంలో ఐజీ, విద్యార్థులు తదితరులు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

స్థానిక సంస్థలఎన్నికల్లో గెలుపే ధ్యేయం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

స్థానిక సంస్థలఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్‌నగర్ ప్రజావేదికలో సత్తెనపల్లి మండల కమిటీ అనుబంధ కమిటీల.అధ్యక్ష కార్యదర్శుల సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇంచార్జ్‌లతో మంగళవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తెలియజేయాలనీ, పదవులు పొందిన వారు, కార్యకర్తలు పార్టీ బలో పేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు గుడిపూడి సొసైటి అధ్యక్షులు గద్దె అప్పారావు టిడిపి నాయకులు ఆళ్ళ సాంబయ్య, దరువూరి నాగేశ్వరావు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం : పిన్నెల్లి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రైతులను మోసం చేసిన ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అని, వైఎస్ఆర్సిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పిన్నెల్లి రామకష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు అందించాల్సిన ఎరువులను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి బ్లాక్ మార్కెట్ ద్వారా కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయల వరకు స్కామ్ చేసి రైతులను దగా చేస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ధరల స్థిరీకరణ నిధి ద్వారా రూ 7802 కోట్లు ఖర్చు చేసి రైతులకు అండగా నిలిస్తే, కూటమి ప్రభుత్వం దానికి మంగళం పాడిందన్నారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని, రైతు భరోసాను ఎత్తివేసి అన్నదాత సుఖీభ పేరుతో ఏటా రూ 20వేలు ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలకు కలిపి రూ5వేలు వేసి దగాచేశారన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, కోట్ల పాపిరెడ్డి, అమరయ్య ఉన్నారు.

కల్వర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - క్రోసూరు

పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు కూటమి నాయకులు ఆధ్వ ర్యంలో సిద్ది ఎడుకొండలు ఇంటి వద్ద కల్వర్ట్ నిర్మాణానికి గ్రామపార్టీ అధ్యక్షులు పొత్తూరి రవి కుమార్, ఆవుల వినోద్ కుమార్ శంకుస్థాపన చేశారు. టీడీపీ క్రోసూరు మండలం ఆర్గనైజింగ్‌సెక్రటరీ జడ సుబ్బు మాట్లాడుతూ పెరికపాడు గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, మౌలికసదుపాయాలు కల్పన కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. బూత్ కన్వీనర్ పి. వసంతరావు, యూనిట్ కోకన్వీనర్ కుంభ సాంబశివరావు, యువగళం గ్రామకార్యదర్శి సిద్దెల దిలీప్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు బి. సుబ్బారావు, జడనాగరాజు, జనసేనపార్టీ పెదకూరపాడు నియోజక వర్గం నాయకులు బయ్యవరపు శ్రీకాంత్, సిద్దిరవికుమార్ పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - యడ్లపాడు

సంగం డెయిరీ, యడ్లపాడు ఎంపిసిఎస్ కలిసి పాల ఉత్పత్తిదారులకు రూ.100లకు రూ.12 ల చొప్పున మొత్తం రూ.6,48,193లనుబోనస్‌గా పంపిణీ చేశారు. కార్యక్రమం లో సంగం డెయిరీ పాలకవర్గ సభ్యులు పావులూరి శ్రీనివాసరావు, సంగం డెయిరీ రీజినల్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, పల్నాడు జోనల్ మేనేజర్ కాట్రా నరేష్‌కుమార్, సూపర్‌వైజర్ పుట్టా వెంకటేష్, సొసైటీ అధ్యక్షులు పోపూరి కృష్ణా రావు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

రైతులతో కన్నీళ్లు పెట్టిస్తే ప్రభుత్వాలు కూలిపోతాయి

డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతుల ఉసురు పోసుకున్న ప్రభుత్వాలకు భవిష్యత్తు ఉండదని రైతులతో కన్నీళ్లు పెట్టించిన ప్రభుత్వాలు పడిపోవటం ఖాయమని పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా రెవెన్యూ డివిజన్ పరిధిలోని నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలో రైతులు మంగళవారం వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నరసరావుపేట ఆర్డిఓ మధులతకు వినతిపత్రం అందించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ సొసైటీలకు ఇచ్చిన యూరియాను టిడిపి నాయకులు వారి ఇళ్లల్లో పెట్టుకున్నారని ఆరోపించారు. యూరియా బ్లాక్‌లో తరలి వెళ్లకపోతే అర్ధరాత్రి వేళల్లో పొందుగల చెక్ పోస్ట్ వద్ద పోలీసులు ఎందుకు తనిఖీలు ఎందుకు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి విడుదల రజిని మాట్లా



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

డుతూ అధికారంలో ఉన్న ప్రతిసారి రైతులను దగా చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. నరసరావుపేట రెవెన్యూ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు హాజరయ్యారు.

వైసిపి పోరుబాట డ్రామా : యాగంటి

ప్రజాశక్తి - మాచర్ల

వైసిపి పార్టీ చేసే అన్నదాత-పోరుబాట ఒక డ్రామా అని, రాష్ట్రంలో ఏ రైతు సోదరుడు నమ్మడని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యూరియా సమస్య దేశమంతా ఉందనీ, ఏపీపై ఆ ప్రభావం పడకుండా సీఎం నారాచంద్రబాబు నాయుడు చూస్తున్నారని అన్నారు. రైతు సోదరులందరూ దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, సొసైటీ ఆఫీసులలో, డిసిఎంఎస్ కేంద్రాల నుండి మందు కట్టలు తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు, గోలివెంకటేశ్వర్లు, రమేష్, తిక్క కొండలు, దుర్గాగులు ప్రసాద్ , కష్ణరఫి పాల్గొన్నారు.

రైతులలో అవగాహన కల్పించండి

ప్రజాశక్తి - క్రోసూరు

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది, వీఆర్వో , పంచాయతీ సెక్రటరీ,మహిళా పోలీస్ ఒక టీంగా ఏర్పడి యూరియా వాడకంపై రైతులలో అవగాహన కల్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్ తెలిపారు. అవసరం మేరకే యూరియా వినియోగంపై రైతులలో అవగాహన కల్పించాలి. మంగళవారం క్రోసూరు-1 రైతు సేవా కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహసిల్దార్ వివి నాగరాజు, మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు.

ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వారం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరశిస్తూ చేపట్టే నిరసన వారం ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ మాచర్ల జోన్ నాయకులు ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని ఎపిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి.రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 17వ తేదీల్లో వివిధ దశల్లో నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పి. రాములనాయక్, సాని శ్రీనివాసరావు, బి.ఆనంద్, కె.కృష్ణా రావు, జిల్లా ఉపాధ్యక్షులు బి. ఆంజేయులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్‌స్థాయిలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్ దుగ్గి బాబూరావు, సెక్రటరీ చల్లా జాన్ పాల్, చిల్కా సురేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి.క్రిష్ణ, ఎం.గణేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేరి సూజన్,కె.జి.బి.వి ప్రిన్సిపాల్, సి.హెచ్. ఇందిరా ప్రియదర్శిని పాల్గొని మాట్లాడారు.

సృష్టికి మూలం మాతృత్వం

ప్రజాశక్తి - అమరావతి

ఈ సష్టికి మూలమే మాతృత్వమనీ, మాతృమూర్తులైన గర్భిణీలకు ప్రతినెల 9వ తేదీ పోషకాహారాన్ని పంపిణీ పంపిణీ చేస్తున్నామని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. మండల టిడిపి నాయకులు అమరావతికి చెందిన పోలిశెట్టి సాయిబాబు, సుశీల కుటుంబ సభ్యుల సహకారంతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చినటువంటి గర్భిణీలకు మంగళవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ప్రతినిధి షేక్ లియాకత్ ఏ.వెంకటేశ్వరరావు, కవిత, వెంకట అభిరామ్, కోలా వెంకటేశ్వరరావు, కోల మల్లి,మల్లెల శివశంకర్,కుంచాల వెంకట్రావు,ఎస్ బి కానిస్టేబుల్ సుబ్బారాయుడు,కోలా సాంబయ్య,తోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల స్థిరీకరణపై శిక్షణ

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సుస్థిర అభివృద్ధిలక్ష్యాల స్థానికీకరణపై రెండు రోజుల డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. డీఎల్‌డీవో రాజగోపాల్ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శిక్షణ కార్యక్రమానికి డి.ప్రదీప్‌కుమార్, కె.ఏసోబు, జి.సదాశివ కుమారి, సురేష్ ట్రైనర్లుగా వ్యవహరించారు. ఇంచార్జి డిప్యూటీ ఎంపి డిఓ షేక్‌అజీజుర్ రెహమాన్, నందిగామ పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, సి.కృష్ణప్రసాద్, ఫణిదం, కట్టమూరు డిజిటల్‌అసిస్టెంట్లు శివశంకర్, లక్ష్మణ్‌రావు, జూనియర్‌అసిస్టెంట్ విజయ సుందర్‌దాస్ పాల్గొన్నారు.

మంచి నీటి ట్యాంక్‌కు మరమ్మతులు చేపట్టండి

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు గ్రామంలోని 1,2 వార్డు ప్రజలకు మంచి నీటిని అందించుట కొరకు నిర్మాణం చేపట్టిన మంచినీటి ట్యాంకుకు మరమ్మతులు చేపట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకి అర్జీ ఇవ్వడమైనది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిల్కా ఏషియ్య మాట్లాడుతూ మంచినీటి ట్యాంకుకు ఏర్పాటు చేసిన మెట్లు పూర్తిగా విరిగిపోవడం వలన ట్యాంకు శుభ్రం చేయడానికి వీలు కావడం లేదని , వెంటనే ఆ మెట్లను పునర్నిర్మాణం చేసి, ఇతర మరమ్మతులు చేపట్టాలని అన్నారు. కౌలురైతు సంఘం పల్నాడుజిల్లా కమిటీ సభ్యులు తిమ్మిశెట్టి హనుమంత రావు మాట్లాడారు. చిల్కా ఎలిజిబెత్, సుబాబు, రాంబాబు, బాలరాజు, వినయ్ పాల్గొన్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి డి.పాప కుమారి హెచ్చరించారు. వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మాచర్ల, కంభంపాడు గ్రామాలలో ఎరువుల షాపులను తనిఖీలు చేశారు. నానో డిఏపి వాడినట్లైతే మొక్కలకు అధిక మోతాదులో పోషకాలు అందుతాయని తెలియచేశారు. కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ విస్తరణ అధికారి యం. మార్కండేయులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది అంజి నాయక్, కష్ణారెడ్డి, జగన్, గోపి క్రిష్ణలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

పట్టణంలోని జిడిసిఎంఎస్‌లో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కారంపూడి మండల ప్రత్యేక అధికారి ఎం.నవీన్‌కుమార్, ఏడీ ఇండస్ట్రీస్, తహసీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లునాయక్, మండలవ్యవసాయాధికారి పి.నరసింహ రావు పర్యవేక్షించారు. రైతులతో మాట్లాడారు. నానో యూరియాను వాడితే 80 శాతం వరకు మొక్క ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని కోరారు. గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సిబ్బంది, గ్రామరైతులు పాల్గొన్నారు.

రూ. 10 లక్షలకు చేపలచెరువు వేలం పాట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో ఎమ్‌వి ట్యాంక్ చేపలచెరువు వేలంపాట గ్రామసచివాలయం ప్రాంగణంలో నిర్వహించారు. వేలం ప్రక్రియలో ఆర్డిఓ కె.మధులత పాల్గొని వేలం ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామానికి చెందిన చుండి కొండలరావు, ముండ్లమూరి కోటేశ్వరావు పోటీ పడ్డారని ప్రభుత్వ పాటను రూ 5.34 లక్షలుగా నిర్ణయించారు. ఇరువురు మధ్య జరిగిన వేలం ప్రక్రియలో ముండ్ల మూరి కోటేశ్వరావు రూ.10.10 లక్షలకు పాటను గెలుచుకున్నారని తెలి పారు. ఈ కార్యక్రమం పారదర్శ కంగా, సజావుగా సాగిందని అధికారులు వెల్లడిం చారు. కార్యక్రమం లో ఎంపిడిఓ టి.వి. కష్ణకుమారి, తహసీల్దార్ కె.వేణు గోపాల రావు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధిగ్రస్తులకు క్యూబ్ రూట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పోషకాహార ఫుడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.జగన్ నరసింహారెడ్డి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ రామయ్య, హెల్త్ అసి స్టెంట్లు సురేష్, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయొద్దు

ప్రజాశక్తి - మాచర్ల

మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ మాచర్ల నియోజకవర్గ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంతో బహుజన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. పది మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రైవేటీకరణవైపే అడుగులు వేస్తుంటారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఎస్పీ పట్టణ అధ్యక్షులు జానీ, మల్లికార్జునాచారి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - యడ్లపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆదేశాలు మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ (దిశ) పర్యవేక్షణలో మంగళవారం యడ్లపాడు మండలం కేంద్రం సెయింట్ ఆన్స్ అర్ట్ అండ్ సైన్స్ మహిళ జూనియర్ కాలేజీలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ 2025లో భాగంగా చిలకలూరిపేట సిహెచ్‌సి ఐసీటీసి కౌన్సలర్ యం.హనుమంతరావు మాటాడారు. కరపత్రాలు, పోస్టర్స్ పంపిణీ చేశారు. కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల మేరీ కళాశాల అధ్యాపకులు ఆమని, భవ్య అమూల్య , జబ్బర్, క్లస్టర్ లింక్ వర్కర్స్ షేక్ నాగులబి మెర్సీ ఫ్లారెన్స్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ పసుమర్రులో మంగళవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న డి.పద్మావతికి, పఠాన్‌ఖాదర్ మస్తాన్‌కి సన్మానం చేస్తూ అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యడవల్లి హను మంత రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ నాయకులు హరిబాబు పాల్గొన్నారు.

క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో కళాశాలలు, పాఠశాలల్లో గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన క్యూర్ కోడ్ స్టిక్కర్‌ను పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్. బి.రవి మాట్లాడుతూ జిల్లాలో 2 నెలల పాటు ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్‌కార్యక్రమం జరుగుతుందన్నారు. క్యూర్ కోడ్ స్టిక్కర్ జిల్లాలోనిజూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రదర్శిస్తామన్నారు. జిల్లాలెప్రసి ఎయిడ్స్-టిబి అధికారి డాక్టర్ మురళి కృష్ణ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది పిపిటిసిటి కౌన్సిలర్ జ్యోతి, అమరావతి ఐసిటి సి కౌన్సిలర్ సురేష్ బాబు, లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్ వైజర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

శేషయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి - మంగళగిరి

గుండెపోటుతో మృతి చెందిన ఏపీ చేనేత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేఎన్ శేషయ్యకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే శివ దుర్గారావు, పి. బాలకృష్ణలు మంగళవారం సంతాపం తెలిపారు. వారు మాట్లాడుతూ చేనేత సమస్యలు తెలుసుకోవడానికి తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో పర్యటించి నప్పుడు శేషయ్య ఆ బృందంలో ఉండి అధ్యయనం చేశారని గుర్తు చేశారు. భారీ తుఫాన్ సందర్భంగా కర్నూలు జిల్లా నాగులదిన్నె రాజోలు గ్రామాలలో చేనేత కుటుంబాల ఇండ్లు పూర్తిగా కూలిపోయిన సందర్భంలో రాష్ట్ర కమిటీని ఆహ్వానించి వారికి పక్కా ఇల్లు నిర్మించా లని, నాగులదిన్నె నుండి కర్నూలు వరకు పాదయాత్ర జరిపి కలెక్టరుకు వినతి పత్రం ఇవ్వటంలో కీలక పాత్ర పోషించారన్నారు. శేషయ్య మృతి చేనేత వర్గానికి తీరనిలోటని రాష్ట్ర కమిటీ తరఫున సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



హరిదాసును అభినందిస్తున్న టిడిపి నాయకులు

బత్తుల హరిదాసుకు అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన బత్తుల హరిదాసును మంగళవారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో, పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ నందం అబద్దయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హరిదాసుకు అభినందనలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యారావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, క్రోసూరి రాజశేఖర్, కట్టెపోగు రాజీవ్ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానమ్మపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9న నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గర్భిణీలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యవంతమైన చిన్నారులకు జన్మనివ్వాలని వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు జరిగే విధంగా మానసికంగా సిద్ధపడాలని, ఏఎన్ఎమ్స్ అవ గాహన కల్పించాలని చెప్పారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న టిడిపి నాయకులు

ఎల్వోసీ చెక్కు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి పట్టణంలోని పీఎంఏవై ఎన్టీఆర్ నగర్(టిడ్కో) ఏ-1 బ్లాక్‌కు చెందిన కొల్లూరు రాజ్యలక్ష్మికి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.లక్షా25వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబం సభ్యులకు చెక్కు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్‌రియాజ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, టీడీపీ నాయకులు, కొల్లి శ్రీనివాసరావు, ఉప్పు మహేష్, కాకి మల్లికార్జున రావు, పి.రామకృష్ణ, చెన్నుపట్నం సత్య, అవ్వారుసుబ్బారావు, బిట్ర నాగరాజు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

మరమ్మతుకు నోచని మంచినీటిపైపు

పర్యవేక్షణా లోపంతో డ్రైనేజీలోకి తాగునీరు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం విజ్ఞానపురంలోని మొదటి లైన్‌లో పగిలి పోయిన తాగునీటి పైపులైన్ నుండి తాగు నీరు వృథాగా ప్రవహించి, సమీపంలోని మురుగు కాలువలోకి కలిసి పోతోంది. సమస్యను పరిష్కరించాలని స్థానికులు పదేపదే విజ్ఞప్తి చేసినా, ఇప్పటివరకు అధికారులు స్పందించలేదని స్థానికులు వాపోతున్నారు. ఒకవైపు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు శుభ్రమైన నీరు కలుషితమైన డ్రైనేజీలో కలిసిపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో మురుగు కాలువ పొంగి, కలుషిత నీరు పగిలిన పైపులైన్ ద్వారా స్వచ్ఛమైన నీటి సరఫరా వ్యవస్థలోకి తిరిగి చేరే ప్రమాదం ఉందన్నారు. ఈ నీటిని తాగితే టైఫాయిడ్, కలరా, డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని, పగిలిపోయిన పైపులైన్‌ను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞానపురం వాసులు డిమాండ్ చేస్తున్నారు.



మురుగుకాల్వలో పగిలిపోయిన తాగునీటి పైపు

చినుకు పడితే చిత్తడే

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరు చిన్నపాటి వానలకే రోడ్లు మురుగు నీటితో నిండిపోతున్నాయి. మేడికొండూరు నుండి మంగళగిరిపాడు, తురకపాలెం, డోకిపర్రు వెళ్లే ప్రధాన పంచాయతీ రహదారిపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తోంది. పంచాయతీ అధికారుల అలసత్వంతో మురుగు కాలువల నిర్వహణ లోపం వల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఫలితంగా సమీప నివాస గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉంది. పంచాయతీ రోడ్డుపై మురుగునీరు ప్రవహించే సమీప ప్రాంతంలో ప్రైవేటు ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులకు విష జ్వరాల ప్రబలేఅవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొద్దిపాటి వర్షానికి సైతం కాలువలను తలపించే విధంగా ఈ రోడ్డు పరిస్థితి ఉండటంతో పైగ్రామాలకు వెళ్లే వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా మేడికొండూరు పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేసి మురుగునీటిని కాలువల్లో వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



తురకపాలెంరోడ్డులో మురుగునీటితో నిండిన రోడ్డు

ఉత్తమ ఉపాధ్యాయుడు రవీంద్రబాబుకు అభినందనలు



రవీంద్రబాబును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఉత్తమ ఉపాధ్యాయునికి పాఠశాల తల్లిదండ్రులు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా జొన్నాదుల రవీంద్రబాబు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని పొందారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్త రెడ్డిపాలెంలో పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు కలిసి అభినందన సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు రఘు చలపతిరావు, రాయల సుబ్బారావు పాల్గొన్నారు. ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థుల నమోద సంఖ్యను పెంచే విషయంలో విశేష కృషి చేశారని తెలిపారు. మనబడి మన భవిష్యత్తు నిధులను సమర్థవంతంగా ఉపయోగించి పాఠశాలలను సురక్షించుకోవడం, పాఠశాల, విద్యార్థుల అభివృద్ధిపై ఆయన కున్న నిబద్ధతకు ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలతో పాటు విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ప్రైవేటు సంస్థ స్నేహ హస్తాలు ఫౌండేషన్ ద్వారా విద్యార్థులు రాసుకునేందుకు (స్టేషనరీ) ఉపయోగపడే ఉపకరణాలను మూడేళ్లుగా అందిస్తున్నారని తెలిపారు. పాఠశాల పట్ల సమాజానికి మంచి సంబంధం ఉంటేనే విద్యార్థుల నమోదు శాతం పెంచ గలుగుతామన్నారు. గ్రహీత రవీంద్రబాబు మాట్లాడుతూ పాఠశాల విధినిర్వహణలో అధికారులతో పాటు గ్రామస్తుల పరిశీలన కూడా ఉంటుందని అందరి సమన్వయ సహకారాలతో పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రఘుచలపతిరావు, ఆర్.సుబ్బారావు, ఎంఆర్సి సిబ్బంది, సివరిపిలు, సహాయ ఉపాధ్యాయులు కె శివ రాంబాబు , తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, సానిటరీ వర్కర్, మధ్యాహ్న భోజన నిర్వహణ సభ్యులు పాఠశాల విద్యార్థులు పూల బొకేలు పూలమాలలు, దశ్శాలువాతో రవీంద్రబాబును సత్కరించారు. అనంతరం ఎంఈఓలు రఘుచలపతిరావు, సుబ్బారావును పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు సత్కరించారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాశక్తి - దుగ్గిరాల

సమీకృత పోషక యాజమాన్యం చేపడితే నేల ఆరోగ్యంగా ఉండి మంచి దిగుబడి నిస్తుందని పూర్తిగా రసాయనిక ఎరువుల మీద ఆధారపడితే భూమిలోని సూక్ష్మ ధాతువులు లోపించి నేల చౌడుబారి పోతుందని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సునీత అన్నారు. మండ లంలోని పెద్దపాలెం శంగారపురం గ్రామాలలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జీవన ఎరువులు నానో ఎరువులు పశువుల ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు వాడాలని రైతులకు సలహానిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో రాజ వంశీ వెటర్నరీ డాక్టర్ సతీష్ ఏఈఓలు ఆదిలక్ష్మి ప్రజ్ఞాన్ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలం పిడపర్రు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం భాగంగా రైతు సోదరులకు యూరియా మీ చెంతకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికంగా యూరియా వాడటం వల్ల నష్టాలను గురించి తెలియచేశారు. మండలంలో తగినంత యూరియా అందుబాటులో ఉందనీ,ఆందోళన చెందవల సిన అవసరం లేదని



కొల్లిపర్లలో రైతులకు యూరియా అందజేస్తున్న అధికారులు

తెలియ చేశారు. ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రాలకులకు 113 టన్నుల యూరియా అందించామని తెలియ చేశారు. యూరియా బదులు నానో యూరియా వాడాలని వివరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు

యూరియా మీ చెంతకులో భాగంగా జిడిసిఎంఎస్ పుసులూరు సొసైటీని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ మోహన్‌రావు సందర్శించారు. ఇప్పటి వరకు జిడిసిఎంఎస్ పసులూరుకి 144 టన్నులు యూరియా 85 టన్నులు డిఏపి తెప్పించామని, 440 బస్తాలు స్టాక్ ఉందన్నారు. అనంతరం పుసులూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవ సాయ అధికారి ఐ. సుబ్రహ్మణ్యం నిర్వహించారు. తెలిపారు.



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

280వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చూస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 280 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిపిఎం నాయకులు డి వెంకట రెడ్డి, సీఐటీయూ నాయకులు వి.దుర్గారావు, యూనియన్ నాయకులు కేస్టీవెన్, షైక్ సుభాని ప్రారంభించారు. దీక్షలలో మల్లె గురవయ్య, జీలాగ వెంకటేశ్వర్లు, ఏనుగుల సాంబశివరావు, దామవరపు నాగేశ్వరావు, కొర్రపాటి ఆదినారాయణ కూర్చున్నారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలంటే కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధపడండని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు కే.స్టీవెన్ మాట్లాడారు. కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.



ఎరువుల కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ప్రియదర్శిని

రైతులకు అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని ఎరువుల కొరత విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు. ఎమండలంలో ఇప్పటివరకు వరి దాదాపు 5300 హెక్టార్ల వరి, 700 హెక్టార్లు ఇతర ఉద్యాన పంటలు రైతులు సాగు చేస్తున్నారని వివరించారు. వరి 30 నుండి 45 రోజుల పంట కాలంలో ఉంది. మొత్తం మండలానికి కావలసిన ఎరువులు దాదాపు 1600 నుండి 1800 మెట్రిక్ టన్నులుగా అంచనా వేసినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు రైతు సేవాకేంద్రాలు ద్వారా దాదాపు 356 మెట్రిక్ టన్నులు, జిడిసిఎంఎస్, చేబ్రోలు , నారాకోడూరు, పిఎసిఎస్ వేజెండ్ల , 844 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా దాదాపు 200 మెట్రిక్ టన్నులు మొత్తం కలిపి సుమారు 1400 మెట్రిక్ టన్నులు మండలంలోని రైతు సోదరులకు సరఫరా చేసినట్లు తెలిపారు. యూరియా అధిక ధరలు అమ్మిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ, అలాంటి సంఘటనలు ఎక్కడైనా చోటు చేసుకుంటే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని కోరారు.

జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానం నందు మంగళవారం గుంటూరు జిల్లా షటింగ్ బాల్ జూనియర్ బాలబాలిక జట్ల ఎంపిక జరిగినది. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి నుండి 50 మంది బాలురు క్రీడాకారులు, 30మంది బాలికలు క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 12 మంది బాల బాలికల ను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్టు గుంటూరు జిల్లా షటింగ్ బాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బొంత అనిల్ తెలిపారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కడియం జయరావు పాల్గొని జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించాలని సూచించారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13, 14 తేదీలలో నెల్లూరు జిల్లా బుచ్చిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల యందు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో వివిధ పాఠ శాలల్లో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులు బాల కృష్ణ, శ్రీనివాసరావు, నాగరాజు పాల్గొన్నారు.

తురకపాలెంలో వ్యాధుల నిర్ధారణపై పరిశీలన

కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర నిపుణుల బృందం పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో ఇటీవల సంభవించిన అసాధారణ మరణాలపై మంగళవారం ఢిల్లీలోని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్‌సిడిసి) నుంచి నిపుణుల బృందం పరిశీలించింది. గ్రామంలో అసాధారణ మరణాలపై కారణాల విశ్లేషణ , నియంత్రణా చర్యల సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ డైరక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆధ్వర్యంలో పర్యవేక్షణ బృందం కూడా కేంద్ర బృందంతో కలిసి పరిశీలన చేసింది. గ్రామంలో మెలియోడోసిస్ ధ్రువీకరించిన ఇద్దరు, అనుమానిత లక్షణాలు వున్న ఐదుగురి ఆరోగ్యాన్ని పరీక్షించారు. ఎన్‌సిడిసి ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం గ్రామస్తుల్లో కొంత మందికి వ్యాప్తి చెందిన ఇన్‌ఫెక్షన్‌కు గల కారణాలను విశ్లేషించి చేపట్టిన నియంత్రణ చర్యలను సమీక్షించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మీడియాకు తెలిపారు. ఎన్‌సిడిసి జాయింట్ డైరక్టర్లు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలోని నిపుణుల బృందం గ్రామంలోని ఆరోగ్య పరిస్తితిని పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాల కారణాలను పరిశీలిస్తున్నారన్నారు. ఇంటింటికి నిర్వహించిన సర్వేలో సేకరించిన రక్త నమూనాలో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్సలు అందించడంతో పాటు, మందులను సూచించారు. అవసరమైన వారికి అధునాతన స్కానింగ్ తీయాలని కోరారు. ఏడుగురు కేస్ షీట్లను పరిశీలించారు. డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అసాధారణ మరణాల కారణాలను పలు రాష్ట్రాల వైద్య ఆరోగ్య అధికారులు విశ్లేషిస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామంలో ఎపిడెమిక్ కంట్రోల్ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీములు ఇంటింటికి వెళ్ళి ప్రజల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఆగష్టు 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 9 వ తేదీ వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో 415 రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారన్నారు. గ్రామంలో మొత్తం ఏడుగురికి మెలియోడోసిస్ కేసులు నమోదు కాగా ఇప్పటి వరకు ఇద్దరికి మాత్రమే ధృవీకరించారని కలెక్టర్ తెలిపారు. మరో ఐదుగురుకి అనుమానస్పద కేసులుగా నమోదు అయ్యాయి. వీరిలో 6 మంది జీజీహెచ్‌లో, ఒకరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని , ప్రస్తుతం వీరందరు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు 2 కిలో మీటర్ల వరకు రహదారులు శుభ్రపరచి చెత్తను తొలగించరాని, కాలువలలో పూడిక తీసి శుభ్రపరచారని, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక శుభ్రత పనులు జరిగాయని , మలేరియా శాఖ ద్వారా గ్రామమంతా ఫాగింగ్ జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలందరికీ ఆహార పానియాలు అందిస్తున్నారని తెలిపారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు



చెక్కులను అందచేస్తున్న వెంకటరామా పౌల్ట్రీస్, వైష్టవి కాంప్లెక్స్ ప్రతినిధులు

గుంటూరు నగరపాలకు సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు.మంగళవారం నగరంలోని వెంకటరామా పౌల్ట్రీస్, వైష్ణవి కాంప్లెక్స్ వారి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి ఆస్తిపన్నుకు సంబంధించి చెక్కులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆయన ఛాంబర్‌లో అందజేశారు. వెంకట రామా పౌల్ట్రీస్ వారు వారి టాక్స్‌కు సంబంధించి రూ.25,21,397లు, వైష్ణవి కాంప్లెక్స్ వారు వారి ప్రాపర్టీ స్‌కు సంబంధించి రూ.13,42,143లు విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వారిని అభినందించారు. నగర ప్రజలు ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ చార్జీలు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.ఐ ఖాజావలి, వెంకటరామా పౌల్ట్రీస్ ప్రతినిధి శివ సత్యనారాయణ, వైష్ణవి కాంప్లెక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్

ఓజోన్ పొర పరిరక్షణపై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి ఆధ్వరంలో ఐ.టి.సి వారి సహకారంతో 8, 9 తరగతుల విదార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కమిషనర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

16న టిజెపిఎస్‌లో వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 16న ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ పరిధిలోని విద్యార్థులకు స్తానిక టిజెపిఎస్ కాలేజిలో వక్తృత్వ(పవర్‌పాయింట్ ప్రజంటేషన్) పోటీలు, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఓజోన్ పొర క్షీణత ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీలు, ఓజోన్ పొర రక్షణ, భూమి రక్షణ అంశంపై పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రతి కళాశాల నుండి ఒక పోటీకి ముగ్గురు విద్యార్థులు పాల్గొనవచ్చని, పోస్టర్ ప్రజంటేషన్‌కు చార్ట్‌లు నిర్వహణ కమిటీ ఇస్తుందని, కలర్స్ అభ్యర్థులు తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు వృక్ష శాస్త్ర విబాగాధిపతి పి.ఎన్.ఎల్.చంద్రిక 9676101585, జంతు శాస్త్ర అధ్యాపకురాలు ఎస్.కె.జమృద్దీన్ బేగం 9492710525, రసాయన శాస్త్ర విభాగాధిపతి బి.జ్యోతి 8919748023ని సంప్రదించాలన్నారు. ఈ పోటీలలో డిగ్రీ, పి.జి, ఇంజినీరింగ్, ఫార్మసి విద్యార్థులు పాల్గొనవచ్చని, ప్రధమ, ద్వితీయ, తతీయ బహుమతులు, పాల్గొన్న వారందరికీ ప్రశంసాపత్రాలు ఉంటాయన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనులు సత్వరం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

తాడికొండ నియోజకవర్గంలో మంజూరైన పనులపై కలెక్టర్ సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్

తాడికొండ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు సరఫరాకు జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన పనులను సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి అధ్యక్షతన తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్‌తో కలిసి తాడికొండ నియోజకవర్గ పరిధిలో జలజీవన్ మిషన్, ఇతర పథకాల ద్వారా మంజూరు చేసిన తాగునీటి సరఫరా పనులపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తాడికొండ నియోజకవర్గ పరిధిలోని తాడికొండ, ఫిరంగిపురం, మేడికొండూరు తుళ్లూరు మండలాల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న నీటి సరఫరా పంపిణీ పైపులైను, నీటి వనరుల పెంపుదల, ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మతు పనుల పురోగతిపై గ్రామాల వారీగా అధికారులతో సమీక్షించి, పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంచినీటి సరఫరా మెరుగుదలకు సంబంధించి అవసరమైన చిన్న, మధ్యతరహా పనులకు ప్రతిపాదనలు వారం రోజుల్లో తయారుచేసి అందిస్తే అనుమతులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెద్ద పనులకు సంబంధించి రెండు వారాల్లో ప్రతిపాదన సిద్ధంచేసి రాష్ట్రస్థాయిలో అనుమతులు మంజూరయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు 70 నుంచి 80 శాతం పూర్తయిన వాటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పూర్తయ్యేలా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులు వెంటనే పూర్తయ్యాలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాల న్నారు. తాగునీటి అవసరాలకు చేపట్టాల్సిన పనులు గ్రామాల వారీగా ప్రతిపాదన అందిస్తే అవసరమైన నిధులు కోసం ప్రభుత్వంతోపాటు, సి ఎస్ ఆర్ ద్వారా మంజూరు చేసేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ కళ్యాణ్‌చక్రవర్తి, డి.ఈ ఏ.రామకృష్ణ, వెనిగండ్ల సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి జయరామయ్య, ఏఈలు, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల్ని అభినందిస్తున్న డిప్యూటీ డిఇఒ, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు

ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్కరించారు. బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి ఏసురత్నం ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండాలని అన్నారు. సమాచార విప్లవం, సాంకేతిక పరిజ్ఞానం ఉపాధ్యాయులు అందిపుచ్చుకొని, బోధనను కొత్తపుంతలు తొక్కించాలన్నారు. విద్యలో టెక్నాలజీ అవసరమే కానీ, టెక్నాలజీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంతోమమేకం కావాలని అన్నారు. సమాజం దృష్టిలో మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపు తెచ్చుకోవాలి అని, బడికి పునాది సమాజమే అని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు హక్కులు, భాధ్యతలు రెండూ అవసరమని, అవి రెండూ పరస్పర సంబంధం కలిగి ఉంటాయన్నారు. రెండిటిలో ఏది కొరవడినా వ్యవస్థ విచ్చిన్నం అవుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ విద్యారంగం కాపాడుకోవటానికి యుటిఎఫ్ ముందు ఉంటుందన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15 నుండి యుటిఎఫ్ ఆధ్వర్యంలో 'ఉపాధ్యాయ రణబేరి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం అవార్డు గ్రహీతలకు రాష్ట్ర సహధ్యక్షురాలు ఏఎన్.కుసుమకుమారి, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు శాలువ, దండలతో సత్కరించి, జ్ఞాపికలు బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా సహధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వర రావు, ఎం.గోవిందు, ఎండి.షకీలాబేగం, టి.ఆంజనేయులు, ఎ.శ్రీనివాసరావు, కె.రంగారావు, కె.కేదార్‌నాద్, కె.కామాక్షి, బి.ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు పూర్వ విద్యార్థి

ప్రముఖ పారిశ్రామికవేత్త వెంకటరత్తయ్య రూ.5 లక్షలు వితరణ

ప్రజాశక్తి- పెదనందిపాడు

పెదనందిపాడు ఆర్ట్స్, సైన్స్ కళాశాల అభివృద్ధికి కాకుమానుకు చెందిన పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామికవేత్త నల్లమోతు వెంకట రత్తయ్య మంగళవారం రూ.ఐదు లక్షలు విరాళం అందజేశారు. రత్తయ్య పెదనందిపాడు ఆర్ట్స్, సైన్స్ కళాశాల లో ఇంటర్, బీకాం చదువుకున్నారు. ప్రస్తుతం ఎరిస్ కంపెనీలో ప్రముఖ వ్యాపారిగా ఎదిగారు. తాను చదివిన కళాశాలను అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో కళాశాల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ ఎరిస్ కంపెనీలో ఏపీ, కర్ణాటక తదితర ప్రాంతాలకు వ్యాపారాన్ని విస్తరించి రత్తయ్య ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించారని ఆయన చెప్పారు. భారి విరాళం అందజేసిన వెంకట రత్తయ్యను అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. పూర్వ విద్యార్థుల విరాళాలతో కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని కాళహస్తి వివరించారు. విరాళం అందజేసిన రత్తయ్య ను కార్యదర్శి డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు చలపతి రావు, సహాయ కార్యదర్శి నర్రా బాలకృష్ణ, కోశాధికారి ఆదిశేషయ్య, ప్రిన్సిపల్ రాఘవయ్య, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



వెంకటరత్తయ్యను సత్కరిస్తున్న కాళహస్తి సత్యనారాయణ